REG.No.M.2185 REG.No.N.45

The First Telugu Bi-weekly in Andhra Desa; The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౧౬ | ప్రమోదూతనామ సంవత్సర భాద్రపద శు॥ ౧౧ బుధవారము 3—9—30 | సంచిక ౩

సంస్థాన ప్రజామహాసభ

అభ్యంకరు గారి అధ్యక్షోపన్యాసము

సంస్థానములలో బాధ్యతాయుత ప్రభుత్వము నెలకొల్పు టవసరము

బ్రిటిషు ఇండియాలోవలె ఖద్దరు, విదేశవస్త్ర మత్తుపదార్థముల బహిష్కరణ ప్రచారముచేయ వలయును.

సంస్థాన ప్రజామహాసభ ద్వితీయ సమావేశము బొంబాయి నగరమున ఆదివారమునాడు సాంగ్లీసంస్థానవాసులగు ప్రొఫెసరు అభ్యంకరుగారి యాజమాన్యమున జరిగినది. నానావిధ స్వదేశసంస్థానములనుండి ప్రతినిధులు వచ్చిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులగు సి. వి. నరసింహఅయ్యరుగారు ప్రతినిధుల నాహ్వానించుచు సంస్థానములలో నిరంకుశ ప్రభుత్వము కలదనియు, ప్రజల ప్రాథమిక హక్కులకు గ్యారంటీ లేదనియు ముద్రణాస్వాతంత్ర్యము లేదనియు గనుక బాధ్యతాయుత ప్రభుత్వము సంస్థానములలో నెలకొల్పవలయునని మరి భారతదేశమునకు సమాఖ్య ప్రభుత్వమే తగియున్నదనియు నుడివిరి. అనంతరము అభ్యంకరుగారు తమ ప్రారంభోపన్యాసము గావించిరి.

ప్రారంభోపన్యాస సంగ్రహము

త్రివేండ్రమువందు జరిగిన మహాసభ తరువాత యెన్నియో విషయములు జరిగినవి. ఇందు బట్లరుకమిషను, సైమన్ కమిషన్ చాలముఖ్యమైనవి. బట్లరుకమిషనువందు సంస్థానప్రజలకుకాని, బ్రిటిష్ఇండియా ప్రజలకుకాని, స్థానము లేకుండెను. విచారణ రహస్యముగ జరిగినను ప్రజల విజ్ఞప్తియొక్క గుణముమాత్రము కొంతవరకు కలిగినది. ఒకటి సామ్రాజ్యప్రభుత్వము సంస్థానముల వ్యవహారములలో జోక్యము కలిగించుకొనుట కధికారము కలదనియు, రెండవది సంస్థానముయొక్క వ్యవహారములలో మార్పులు గావించిన సంస్థానాధీశుని హక్కు కాపాడవలయుననియు సూచింపబడెను. వందలసంవత్సరములనుండి యేలుబడియున్న నేమియో నిగ్రహించజాలకున్నను, సంస్థానాధీశులు తమ నిరంకుశత్వము చలాయించుటయే దీని యర్థమా? సైమన్ కమిషనులకు సంస్థానముల వ్యవహారములగూర్చి జోక్యము కలిగించుకొనుటకు వీరకే బుద్ధిపుట్టె. ప్రధానమంత్రిగారి అజమాయిషీ లేనిది ఆయనను వీరు ప్రజల అభిప్రాయమును గైకొనలేరు. వీరు బట్లరునివేదిక నాధారముగగొని తమ అభిప్రాయముల సూచించిరి కనుక సైమన్ నివేదికయందలి సూచనలు సంస్థానప్రజలకెట్టి మేలొనగూర్చినవిగ లేవు. సంస్థానాధీశులకు ప్రకృతితో నెట్టి సంబంధముకలదని సూచనకెట్టి కారణములను నివేదించలేదు. ఇది ఇటీవల కల్పింపబడినది మాత్రమే. బ్రిటిషుఇండియా రాజ్యాంగవిధానము మారదని తలంపుతో ఇది సూచింపబడినది. సామ్రాజ్య ప్రభుత్వము దాదాపు శతాబ్దమునుండి సంస్థాన వ్యవహారములలో అప్పుడప్పుడు జోక్యము కలిగించుకొనుచున్నది. ఇప్పుడు సంస్థానాధీశులు వైస్రాయిని మాత్రమే తమ కధికారిగ కోరుకొనుచున్నారు. కొనివీరు కౌన్సిలు యాజమాన్యమును నిరాకరించి ఒకవ్యక్తి ఆధిపత్యమే యేలకోరుచున్నారో తెలియదు. దీనవలన వారికి నష్టమేయుండగలదు. నివేదికయందు ఇంతవరకు విదేశశాఖ వైస్రాయి యాజమాన్యమున నున్నదనియు ముందుకూడ నిదేవిధముగ నుండవలయుననియు కలదు. కాని ఈ శాఖ గవర్నరు జనరలు యాజమాన్యముననే పూర్వమునుండి యున్నది. ఈ సూచనల ప్రకారము స్వదేశ సంస్థానములకు సంబంధించిన యే విషయముకూడ కౌన్సిలు వ్యాపక సభముందుకు పోజాలదు. కనుక నిది అంగీకరింపదగినది కాదు. ఇట్టి ఒక అధికారి పరిపాలనము రెండుభాగములుగ జేసినచో చాలకష్టము కలదు.

విశాలభారతమునకు కౌన్సిలు నేర్పాటు చేయుటకై బట్లరునివేదికయందు సూచింపబడినది. ఇందు సంస్థానాధీశుల ప్రతినిధులే యుండవలయునట. ఈ నిరంకుశ ప్రభుత్వము ప్రతినిధులే యుండుటచేత ప్రజలకు మేలు కలుగజాలదు.

పండిత కేశవరావుగారు

వీరు సంస్థాన ప్రజామహాసభ యందు నిజాంరాష్ట్రము తరఫున పాల్గొనిరి.

సంస్థానాధీశులకు సైన్యసహాయము చేయవలసిన చక్రవర్తి ఏజెంట్లకు వ్రాసికొనవలయును. పూర్వమువలె ఏజంట్లే సంస్థానాధీశులతో సంబంధములు చేసికొనిరి. సామ్రాజ్య ప్రభుత్వమెన్నడు జోక్యము కలిగించుకొనలేదు. సైన్యపు అధికారము సామ్రాజ్యముయొక్క ఏజెంట్ల హస్తములయందే యుండవలయునని సూచించుట తగదు. ఈ సూచనలు సంస్థానాధీశుల న్యాయవాదియగు సర్ లెస్లీ స్కాటుగారివి. సైమన్ నివేదికయందు సైన్యమును గూర్చి సూచించిన విధానము మే హోరాలుకు ప్రభుత్వము ఒప్పుకొనజాలదు. సంస్థానాధీశులకీ విధానమువలన నష్టముకలదు. ఈవిషయమున వ్యతిరేక అభిప్రాయములు సూచింపవలసియుండెను. కాని వీరిసహాయము సంపాదించుటకై నిశ్చయించుకొనుట విచారణీయము.

[౨ వ పేజి చూడుడు]

Brake Pills Chicacole city

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవన వంతులుగా జేయును

పలుచబడిన వీర్యమును గట్టి పరచును. ఎక్కువ సేవు బలమును కలుగజేసి సంసార సౌఖ్యమునకు అవకాశ మిచ్చును. శరీరమునకు తేజస్సు కలుగజేయును. ఎటువంటి సుఖసంబంధమైన జాడ్యములైనను చేరజాలవు. ౧ గంటలో వీని అద్భుత సంభోగశక్తి కనపరచి ఆనందమును కలుగజేసి స్త్రీపురుషులను తనివినొందించును. వైరాగిచిటిక, రసవిష గంధాదులు కలియలేదు.

౨౦ మాత్రలు గల సీసా రూపాయలు ౧—౦—౦ ౬౦ మాత్రలు ౩—౦—౦

వశీకర లేహ్యము

వీర్యమును గట్టిపరచును. సింహమువలె పోరాడగల శక్తినిచ్చును. సంభోగమునకు కొంత వ్యవధినిచ్చును. రక్తము శుభ్రపరచును. గొడ్రాండ్రకు సంతానము కలిగించును. స్త్రీపురుషులకు ఆనందము కలుగజేయును. బంగారుతో చేయబడెను. గుణము లేకున్న వారికి డబ్బు వాపసు అంపెదము. సెగరోగములు అంతరించుటకు ఇర్విన్ జ్యాక్సన్ రొబ్బు ౩౦ పెట్టెలు రూ ౨—౮ పెట్టెలుకు రూ ౬—౧—౦ డబ్బా ౩౦ తు. రు ౩ మాత్రమే. ఆర్యవైద్య ఆశ్రమం. చికాకోల్ సిటీ గంజాం జిల్లా.

సిలుకువంటి మజిలీనులు

దోవతులు (చీరలు) వాడెదరు. అన్ని కాలములలోను వాడతగినవి. కొంపిలుకౌను ౧౦ గజము ౫౦ పెద్ద కమీజులగును. రు ౭—౮—౦. ఆరు కమీజులు ౫ అంగుళీములు. మెడకొలత పనితనమైనవి, పెట్టె రు. ౯—౦—౦, పట్టు కమీజులు ౩ గల పెట్టె మీరు అంపిన కొలత ప్రకారము అమర్చినవి. రు ౯—౦—౦. అక్కరలేనిచో ఖరీదు తిరిగి అంపెదము. సూర్యకాంతి పువ్వు రాగము లవలకలు ప్రతిరాయికిపుంపునట్లుగ్గ సెట్టు ౫ రతులు రూ ౫. గుప్తా అండ్ కొ చికాకోల్ సిటీ గంజాం జిల్లా

కలరా కలరా

నలువైపుల కలరా వ్యాపించినది, కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో సెన్ని పోటీ చేయుచున్నదో చూడుము

పన్మాజీ సన్నంజీ సుల్తానులగు రహీంఖాన్ సా॥ మాకిట్లు వ్రాయుచున్నారు:—

అబ్దుల్ కరీం సా॥ పత్రికలను, ఖాసాన్ కంపెని క్లర్కులగు సాహెబు గారికని అక్కడ నాకరుసను కలరా సోకను వీరికేమ ప్రాణములపై ఆపదలువొచ్చెను కాని కరామతుల్లా హుసేన్ సా॥ పత్రికలు మున్నగువారు ఔషధమును క్రమముగ నుపయోగించిరి అందువలన వారు ఆరోగ్యమును జెందిరి

ఈసంవత్సరమే మేము ప్రయాణించు చేయుచున్న అంటువ్యాధులగు కలరా మొదలగు సంభవించినప్పుడు జిందాతిలస్మాత్ యొక్క ఒక చుక్క మందులోని ఆయినచుక్కలవలెను వారివారి వయస్సునుబట్టి త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపు చున్నాము పెరిషోటా ౬౦౨

కార్ఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచిగూడ, హైద్రాబాదు (దక్కన్)

స్థాపితము **ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్** 1923

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము బ్రాంచి కాకినాడ

నెం 877 రెసిడెన్సీరోడ్డులో కొలది దినములలో బ్రాంచి ఆఫీసొకదాని స్థాపించుచున్నారు. అన్నివిధములైన బ్యాంకు వ్యవహారములు జరుప బడును.

కరెంటు ఎక్కౌంట్లు: రూ. 100. అంతకుపై మొత్తములతోను తెరువ వచ్చును. జనవరినుండి జూను వరకూ సం॥ నకు రూ. 2½%, జూలైనుండి డిశెంబరు వరకూ సం॥నకు 2% చొప్పున ను, నెలసరి కనీసపు నిలువ మొత్తములపై వడ్డీయివ్వ బడును. హాఫ్ ఎక్కౌంట్లు మీద జూలైనుండి డిశెంబరుతో అంత్యమగు ఆరు నెలలకూ వడ్డీ ఇవ్వబడదు.

సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు: రూ. 5 తో తెరువవచ్చును. కల్వారు ఎక్కౌంట్లపై నూటికి సం॥ నకు 4½, హాఫ్ ఎక్కౌంట్లపై నూటికి సం॥ నకు రూ. 4 చొప్పునను, ప్రతినెల 6 వ తేదీ మొదలు మాసాంతములోగా, రూ. 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తములపై వడ్డీ ఇవ్వబడును.

ఫిక్సెడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 4½% ఇవ్వబడును. ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లు వివరము, బ్యాంకునందు తెలుసుకొనవచ్చును

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } యుండును.

డి. యస్. శాస్త్రి ఎం. ఏ. సర్టి. ఏ. ఐ. బి. సెక్రెటరీ } రావుబహద్దూరు శిడింబి హనుమంతరావు పంతులు బి. ఏ., బి. యల్., మేనేజంగు డైరెక్టరు.

ఇతర వివరములకు: ఏజంటు ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు (దక్కన్)

మంచిఅచ్చుకన్నులకింపు

చదువుట కానందము

గోలకొండ ప్రెసులో

నొకసారి ఆర్డరిచ్చి

చూడుడు

మేమునూతన పరికరములు తెప్పించియున్నాము ఇంగ్లీషు జాబుపన్లు కూడ చేయుదుము దరలు సరసము. సకాలమున కివ్వబడును. జిల్లాల ఆర్డర్లు శ్రద్ధతో చేసి పంపెదము.

మేనేజరు
గోలకొండ ప్రెస
హైద్రాబాదు దక్కన్.

సం॥ చందా రు ౧-౮-౦ **పూలతోట** విడి ప్రతి ౧కి రు ౦-౨-౦

అనుపమ పుస్తక రూపమున మాస పత్రిక వలెనే నెల నెలకు వెడలు చుండును. ఇందు వివిధ విషయములు, కథలు, ప్రహసనములు—అన్నిటి కంటె ముఖ్యముగా బాల బాలికలకు ప్రత్యేకముగా పెద్ద అచ్చులో భారత మంతయు చిన్నకథల రూపముగాను, ఆడపిల్లల అభినయపు పాటలును నన్గునవియును ప్రకటింపబడు చుండును. ఉస్మానియా ౬ వ ఫారం విద్యార్థుల కొఱకు వారికి తెలుగు పాఠ్య గ్రంథములకు సంబంధించినవిషయములు ప్రతి సారియు ప్రకటించు చుందుము.

బీద విద్యార్థులు విడి సంచికలు పోస్టుబిళ్లలు పంపి తెప్పించుకొనవచ్చును.

మేనేజరు

పూలతోటగ్రంథమాల

నయాంనగరు, హనుమకొండ

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును.

కరీం మోటారు టాక్సీ

టి. వ. గౌలిగూడాంపల్లి హైద్రాబాదు స్టేషన్

ఆంధ్రులకొక యున్నత పాఠశాలావశ్యకత

ఆంధ్రులశక్తి కేంద్రీకరించుటకు ఆంధ్రపాఠశాల మూలాధారము.

నిజాంరాష్ట్రమున ఆంధ్రులు ౬౮ లక్షలున్నారు. అయినను ఏవిషయమునందు ఆంధ్రులకు తావేలేదు

గ్రంథాలయములుపెట్టిన మన యాంధ్ర వ్యక్తిత్వము వెల్లడికాదు.
ఆంధ్రోన్నత పాఠశాల ఆంధ్రోద్యమమును వృద్ధిపరచగలదు

సురవరము ప్రతాపరెడ్డిగారు

సుమారు రెండు సంవత్సరముల క్రిందట చిత్రగుప్తుడు అనువారు (అతడెవ్వడైన నేమిగాని) ఆంధ్రులకొక యున్నతపాఠశాల యావశ్యకమని యెన్నియో కారణములు చూపించి వ్రాసియుండిరి. కాని యదేమి విపరీతమో యెవ్వరును దానిపై చర్చ దీసికొనకున్నను లేక అట్లుచేయ ప్రయత్నించకున్నను, తమ సమ్మతి నైనను వెల్లడించకున్నను తుదకు తమ యసమ్మతికి కారణములైనను వెల్లడింపకపోయిరి. దీని కారణము ఇచ్చటి యాంధ్రులకు ఇట్టి పాఠశాల యుండుట తప్పని తోచినదని చెప్పను. కాని మనవారిలో నిస్పృహ విశేషమని నేనూహించుచున్నాను.

ప్రస్తుతము నేను మరల యీసమస్య లేవనెత్తినందులకు మా పాఠకుల సహనబుద్ధిని కొంత వేడుచున్నాను. నేను పాఠశాలయొక్క యావశ్యకతకు కారణములను దానికి కావలసిన యంశములను గురించి సూక్ష్మముగా నిప్పుడు చర్చించి మరల యవసరమని తోచిన విపులముగా వ్రాయుదును. ఈ రాష్ట్రములో నివసించు నీ క్రిందివిధముగా జనులు విభజింపబడియున్నారు. —

ఆంధ్రులు	౬౮ లక్షలు
మహారాష్ట్రులు	౩౭ ,,
కర్ణాటకులు	౧౫ ,,
ఉర్దూవారు	౧౪ ,,

౧. ఇందు ఉర్దూవారికై ప్రధానముగా నున్నా నిజాం విశ్వకళాపరిషత్తే గాక సైన్సు భాషా గ్రంథములకు లక్షలకొలది — కోటానుకోట్లలో కోట్లకు దిగును — ద్రవ్యము వినియోగింపబడుచున్నది. మరియు ఆంధ్రులలో అల్పసంఖ్య గలవారగు మహారాష్ట్రులకు "వివేకవర్ధని పాఠశాల" కలదు. కాని వీరియంత కొంచెంతల సంఖ్య కలవారికే పాఠశాలయున్నది. మహారాష్ట్రులీ విషయములో దూరదృష్టికలవారు. ఏలయన హైదరాబాదు నగరము మహారాష్ట్రులదికాదు. ఇందు ఆంధ్రులే హెచ్చుసంఖ్య కావున దీని చుట్టుపట్ల గ్రామములన్నియు ఆత్రాపుబల్దా జిల్లాగా నేర్పడియున్నవి.

౨. మనము గ్రంథాలయములు పెట్టినమన యాంధ్ర వ్యక్తిత్వము వెల్లడికాదు. మన బాలబాలికలకొక యున్నత పాఠశాల యుండిన మన యాంధ్రత్వము కేంద్రీకృతమగును. కాని ఉత్త ఆంధ్రజన కేంద్రసంఘముచే కేంద్రీకరింప బడనేరదు.

3 ఇచ్చట ఉర్దూభాషకే ప్రాధాన్యమగుటచే మన బాలబాలికలకు ఆంధ్రభాషలో చిన్న తరగతులందైనను విద్యనేర్చుట కవకాశములేదు. హైదరాబాదు రాష్ట్ర పరిస్థితులకు తగినట్లుగా మన యాంధ్రభాషలో "రీడర్లు" గాని యితర "Text books" పాఠ్యగ్రంథములుగాని లేవు. అందుచే నిప్పుడున్న చెప్పినదే చెప్పుచున్నట్లు యేదియో దొరకిన నదే యుత్తమగ్రంథముగా నెంచి మన పిల్లలకు చదివించుచున్నాము.

౪. ఆంధ్రోన్నత పాఠశాల ఆంధ్రోద్యమమును బహుస్వల్పకాలము లోపలనే వృద్ధిపరచగలదు. ప్రస్తుతము నిజాంరాష్ట్రములో ఆంధ్రుల హక్కులను విచారించు వారెవరు లేరు. విద్యావిషయములందేమి సర్కారీ యుద్యోగములందేమి ఆంధ్రులకు తావేలేకున్నది. ఉన్నతపదవులందు ఆంధ్రులను జూచుట యరుదు. కావున యీ ఆంధ్రుల శక్తినంతయు కేంద్రీకరించుటకు ఆంధ్రపాఠశాలలే మూలాధారములు. అందుకై హైదరాబాదు నగరమందొక్క యున్నత పాఠశాలయైనను లేకుండుట చాల విచారకరము.

౫. అయితే ఆంధ్రోన్నత పాఠశాలకు కావలసిన యంశము లెవ్వి? యనవచ్చును. ప్రథమమున ద్రవ్యము కావలసియున్నది. ఆ లక్ష్యము నెరవేర్చిన సర్వమును స్వాయముగానే సమకూరును. నా యభిప్రాయమున నీ యుద్యమమునకు రెండులక్షల రూపాయలు కావలసి వచ్చును. ఇంత ద్రవ్యము సమకూర్చుట యెట్లని భయపడవచ్చును. గొప్ప యుద్యమమునకై చిల్లరమల్లర ప్రయత్నములు కాక గొప్ప ప్రయత్నములే చేయవలసి యుండును.

౩౭ లక్షల జనసంఖ్యగలిగిన మహారాష్ట్రులు చేయగలిగిన పనిని ౬౮ లక్షల యాంధ్రులు చేయజాలరా? ప్రయత్నించిన హో తప్పక చేయగలరనియే నా యభిప్రాయము. నిజాంరాష్ట్రాంధ్రులలో ననేక రాజులున్నారు. మరి దేశముఖులు, జాగీర్దారులు, దేశపాండ్యాలు, వర్తకులు, ధనికులు, ఎందరో యున్నారు. ఇంతియగాక మన యాంధ్రులు న్యాయస్థానములందు తమతమ తగవులకై ద్రవ్యమును నీటివలె నెట్లు ప్రవహింపజేయుదురో అందరెరిగిన విషయమే. అనేక వకీళ్ళు, పటేలుపట్వారీలు, వతన్దారులు, ఇనాముదారులు వీరందరును సహాయము చేయగలరు. ద్రవ్యమును సమకూర్చుటకై పలుకుబడిగలవారు ఒక డజనుమంది కమిటీగా యేర్పడి ఆంధ్రయువకుల ద్వారా కార్యము సాధింపవచ్చును.

ముఖ్యముగ నాయభిప్రాయములను కొన్నింటిని వెల్లడించియున్నాను. మా యాంధ్రసోదరులు తమతమ యభిప్రాయములను నీపత్రికద్వారా వెల్లడింతురని కోరుచున్నాను. ఇదివరలో వలె అనాదరణ చూపిన మంచికష్టము. కావున ఆంధ్రసోదరులందరును మరల తోచినసలహా నిత్తురని మనవి.

పట్టణపు చందాదారులకు

హైదరాబాదు, సికిందరాబాదు చందాదారులు ఇంతవరకు బాకీయున్న చందాను చెల్లించలేదు. కాన బాకీ యున్న చందా ధనము మా ద్వారకకేగాని, మా కార్యాలయమునకే గాని వారము రోజులలో చెల్లించ ప్రార్థితులు.

మేనేజరు

కళావంతుల సంస్కరణము

పెద్దపల్లిగ్రామ ప్రచారము

ఈ సంఘము ప్రధాన కార్యదర్శి మంగళగిరి వీరరాఘవయ్య ఆగస్టు ౬.౭ వ తేదీలలో కరీంనగరు జిల్లా పెద్దపల్లి గ్రామమునకు సంఘ సంస్కరణమునుగూర్చి ప్రచారమునకై వెళ్లిరి ఈ గ్రామమునందుగల కళావంతులు (భోగము వారు) మిక్కిలి పతితులై అతిహీనమైన వ్యభిచారమే వృత్తిగాగొని తమ మానమును డబ్బునకై వెచ్చించుచుంటిమని తలంపక మహా మూఢమున నున్నారనుట సందేహములేదు. ఈ గ్రామ ప్రచారమెంతయు కష్టసాధ్యమయ్యెను. ఏలయన గ్రామవాసులలో యితర జాతులవారెవ్వరును యింతకై యించుకైనను యుత్సాహము జూపరైరి తుదకు వారి గృహముల దెలిసికొని ౩౦ కుటుంబములవారియొద్దకు జని సాంఘిక దురాచారములగూర్చి తర్కించి అందుగల నీచత్వమునుగూర్చి విపులపరచి సాంఘిక దోషములనుండి తొలగు ప్రయత్నములను యుద్బోధింపబడెను. అచట సుమారు ౨౦ బాలికలు తమ యొద్దసొమ్ము జేసున్నవి ఋణముచేసి నచమయిన పశుప్రవృత్తికై విటుల జాకర్షించు ఆటపాటలను నేర్పించుచుండుట మిక్కిలి శోచనీయము. ఈ గ్రామవాసులైన యీసాంఘికులు ఎప్పటికైనను దురాచారముల వీడెదరా? వీరిని సంస్కరింప సాధ్యమాయని శంకగలుగు చుండినను, ప్రయత్నపూర్వకమున తప్పక యీ సాంఘిక దోషములు తొలగునని నిస్సంశయము చెప్పవచ్చును.

ఈ గ్రామమందు యీ జాతివారు ఇతరజాతులవారి బాలికలను పెంచి పశుప్రవృత్తిలో పెట్టు సర్వసాధారణకృత్యము గానుండుటజూచి, అచ్చటి ప్రభుత్వము వారు వారి నందర బిలిపించి. యీబాలికలకందరికి వివాహము జేయుటకుల ప్రారంభమాత్రమునైన సిద్ధయమును జైకొనిరి కాని పిదప వారు ఆ బాలికలను పశువృత్తికై తయారుచేయు చున్నారు. ఈ విషయమున నిజాం ప్రభుత్వమువారు యించుక శ్రద్ధదీసికొనినచో యీ సాంఘిక దురాచారముల నిర్మూలనమునకు ఎంతయు ఉపయోగముగ నుండగలదు.

ఈ విధముగానే, ఇదియొక జాగీరుగ్రామము పరిపాలకులు సమర్థుల సంస్కారములందు వృద్ధులలో యీ వ్యభిచారిణులచేతను కోట భవనములలో శుభసూచకమని తలంచి నృత్యగీతములను జరిపించి ఆనందించెదరు. వ్యభిచారిణుల నృత్యగీతములు శుభసూచకముగాక దురలవాటులకు కారణమని గమనించి యట్టి దురాచార నిర్మూలనమునకై ప్రయత్నించెదరుగాక!

ఆ గ్రామ కళావంతులలో నాగూరు కౌలయ్యగారి కుమార్తెయును, శోభయును. రజస్వలయై యీదురాచార పిశాచమునకు బలియొసంగుటకు సిద్ధముగా నున్నారు. వారి రవురిలో కౌలయ్యగారి కుమార్తెను, చిట్యాల అను గ్రామములోనొక రెడ్డి దొరగారు కన్నెరికముజేయ సమకట్టినట్లు తెలియవచ్చినది. గౌరవముగల కుటుంబీయులు యిట్టి దుష్కార్యములకు ప్రోత్సాహపరచుట మిక్కిలి శోచనీయము.

ఈ గ్రామవాసులలో యీ సంఘ సంస్కరణమునకై స్త్రీలు చూపిన యాదరణమునైనను పురుషులు జూపజాలకున్నారు. ఐనను యీ మా ప్రచారముచే యించుక యీ సాంఘిక సంస్కరణములు వారి హృదయములలో నాటబడినవని చెప్పవచ్చును. మాచే నాటబడిన సంస్కరణబీజము అంకురించి గొప్ప వృక్షమయి సంస్కరణములో కొలది కాలములో ముందంజవేయ గలుగుటకు పరమేశ్వరుడాశీర్వదించుగాక!

ఇట్లు

ఎస్ శ్యామరావు అధ్యక్షులు

మంగళగిరి వీరరాఘవయ్య కార్యదర్శి

భారత ఇండస్ట్రియల్ కంపెనీ దివాలాతీయుట

పై కంపెనీవారు వాటా ౧కి ఎ౫ల చొప్పున వసూలు చేసికొని యుండిరి. గోలకొండ పత్రికలో నిదివరకొకరిద్దరు వాటాదార్లు పై కంపెనీ మూయబడినందున తమ పైకము వాపసు చెల్లించుటకు కోరి యుండిరి. అందుపై సుమారు నెలదినములనుండి కంపెని డైరెక్టరుగారొకరు వాటాదార్లు ౫౧౦ రూపాయల మొత్తములు పూర్తిగా చెల్లించవలసినదని చెల్లించ కుండిన కోర్టులో దావాలు చేయగలమని బెదరించి జాబులు వ్రాయుచున్నారు. ఇది ఏ నియమముల ననుసరించి చేయుచున్నారో తెలుపలేదు. అయినను వాటాదార్లకు వారు చిల్లర బాకీలు వసూలుచేసి తర్వాత వాటా ౧కి ౧౧౦ రూపాయలు ఇత్తుమని సెలవిచ్చారు అనగా నిమూ

వినారా?

ఇంగ్లండులో ౯౨ డిగ్రీల ఎండ గాయుటచే ఉష్ణము వ కొగజాలక కొందరు మరణించినారట కొందరు జబ్బుపడినారట.

ఈ సంవత్సరము గణపతి గూడ స్వాతంత్ర్యవాదియై గాంధీ టోపీని ధరించినాడు.

తనిళనాడు నందొక స్త్రీ ఇరువది సంవత్సరములనుండి స్త్రీగానుండి తరువాత పురుషునిగా మారినది.

ప్రపంచమున శ్రీమా దేశీయులే కాగిద నిర్మాణమును కనిపెట్టిరి. వీరు క్రీ. పూ. ౩౦౧ వత్సరములనుండి కాగిదము నుపయోగించుచున్నారు.

బల్గేరియా రాజు చక్రవని భార్యకై ప్రపంచయాత్ర చేయుచున్నారు, వీరి వయస్సు ముప్పది నాలు సంవత్సరములు.

స్విట్జర్లాండునందొక ఫోటోగ్రాఫరు చిన్న దేగలు గూటియందు పాప్పుని యుండగ చేయుపనుల సినిమా ఫిల్ము దీసెను.

ఇంగ్లండునందు ౧౯౭౫ సంవత్సరమున మధుపానము త్రాగుటచే నేరములు చేసినవారు ౫౧౯౭౬ గురు శిక్షింపబడిరి.

డెండ్లనుండి ఏడిన నష్టమునకు తోడుగా వాటా ౧కి ౧౫ రూపాయల నష్టము కలుగుచున్నది, అనగా పదివాటాలకు ౫౧౦ చెల్లించినవారిప్పుడు ౧౫౦ రూపాయలు నెత్తుకొనవలెను. ఈ అంచెనా యేలెక్కలపై నిర్ణయించినారో డైరెక్టరుగారు వాటాదార్లకు తెలుపలేదు. మరియు ఏమా డెండ్లనుండి ఆదాయ వ్యయములేమో వాటాదార్లకు తెలుపలేదు. ఏది యెట్లున్నను అకొంత భాగమయినను చేతులలో యెప్పుడు పడవేతురో అని నిరీక్షించుచున్నాము. మన స్వదేశీ లకంపెనీలే ప్రకారముగా పనిచేసినచో స్వదేశాభివృద్ధి ఎట్లాగు కలదని యెవ్వరు చెప్పగలరు త్వరలో పై యంశములకన్నింటికిని నోటీసు లిమ్ముచున్న డైరెక్టరుగారి పత్రిక మూలమున జవాబియ్యగోరుచున్నాను.

ఇట్లు

ఒక పేద వాటాదారుడు

ప్రజాపక్ష విద్యా మహాసభ

అధ్యక్షుల రాక

సభాధ్యక్షులుగా ఎన్నుకొనబడిన డా. రాఘవేంద్రరావు ప్రిన్సిపాల్ ఎం ఏ పి ఎచ్ డి గారు రేపు గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్సులో ఉదయము ౧౧–౩౦ గంటలకు నాంపల్లిలో దిగుదురు. కావున వారి స్వాగతమునకై సభ్యులు మున్నగువారు స్టేషనుకు విచ్చేయుదురుగాక!

టికెట్లు

ఈ మహాసభా ప్రతినిధులును, ఆహ్వానసంఘ సభ్యులును తమ ప్రవేశ రుసుమును చెల్లించి రసీదు తీసికొనిన వారలకే దొరకును. బయటివారు టికెట్టు తీసికొనవలయును వీరికి సులభముగా నుండునట్లు మహాసభ జరుగుటకు పూర్వము రెండు రోజులు ఉదయము 8 గంటలనుండి ౧౦ గంటలవరకు దిగువ స్థలమున రుసుము చెల్లించి టికెట్టు తీసికొనుటకేకాని రసీదునిచ్చి టికెట్టు తీసికొనుటకేకాని ఏర్పాటు చేయబడినది

రామచంద్రరావు అడ్వకేటు హైకోర్టు ప్యాలెస్ అఫ్జల్ గంజ్

(మొదటి పేజీ తరువాయి)

స్వదేశభారతము (Indian India) ను బ్రిటిష్ ఇండియా భావిరాజ్యాంగ విధానములో ఏలాటి సంబంధము లేకుండ నైజాము యాజమాన్యమున సైన్య... పై పూర్తి అధికారమిచ్చి ౬౦౦ చిన్న నిరంకుశ ప్రభువులు తమ యధికారము చలాయించుటకై నేర్పాటుచేసిన స్వదేశభారతము రెండవ అల్స్టర్ (Ulster) కాకపోదు ఈ పైని నియంత్రించిన స్వదేశ రాజ్యములు ఆర్థిక దీక్షా లాభరహితములుగ ప్రయత్నింపబడుచున్నవి. పై విధానము వలన సంస్థానములు పూర్వమువలె సైన్య సహాయముగూర్చి ధనము చెల్లించవలసి వచ్చును. సైనిక సహాయము మొదలైన వానికైనను భారతీయులకు స్వపరిపాలనము ఇచ్చుటకు వీలు కలిగించుట లేదు.

సైనిక నిశ్చిత సంస్థానముల ప్రజలగూర్చి నొక్క మాటయైనను చెప్పలేదు. ఇందు నైజాము యాజమాన్యమున, నిరంకుశ ప్రభుత్వము సంస్థానములలో సాగుచు నుండునట్లు ప్రయత్నింపబడినది. ఇట్లుగాక సంస్థానాధీశులకు చక్రవర్తితో నేరు సంబంధము నొప్పుకొనబడినది.

సంస్థానాధీశులు శాశ్వతాయుత ప్రభుత్వము నెలకొల్పినచో బ్రిటిషువారికి జోక్యము కలిగించుకొను అవసరముండదు. ఇట్టి పరిపాలనము స్థాపించిన సంస్థాన ఆంతరంగిక వ్యవహారములలో జోక్యము కలిగించుకొనరు దని నొక పద్ధతి యేర్పాటు చేయవచ్చును. ఉపసంహారముగ పూర్వముగ బ్రిటిష్ ఇండియాకంటెనుండి భారతదేశముపై నధికారము సంపాదించినప్పుడు యేర్పాట్లు జరిగినట్లు చక్రవర్తి ప్రభుత్వము భావిభారత ప్రభుత్వముతో చేసికొనవచ్చును. సంస్థానప్రజలకు బ్రిటిషుఇండియా ప్రజలవలె హక్కులు ప్రసాదించిన భారతసమాఖ్యలో చేర్పడగలరు, దీనికి సంస్థానాధీశులొప్పుకొనకున్న రెండవ అల్స్టర్ గా మారి వీరు భారతదేశశత్రువులుగ జూడబడుదురు సంస్థానాధీశులు భారతదేశ ప్రభుత్వముతో సంబంధము లేకున్నచో లాభమేమియుండగలదు.

పైవిషయము లన్నియు సంస్థానప్రజలు కోరుచున్న విషయము సంస్థానప్రజలు రౌండుటేబిలు సభయందు ప్రాతినిధ్యము కోరిరి. కాని నిరాకరింపబడెను దీనిని బట్టిచూడ వీరి ప్రజలకు అసభయందు పాల్గొనుటకు నిరాకరింప బడినదన్న మాటయే. మనము దేశముపై భారముంచి కృషి సలుపవలయును విజయము తప్పక చేకూరును ఇందేమాత్రం

తీర్మానములు

స్వాతంత్ర్య సమరమునందు నిర్బంధింపబడిన వారి నందరిని అభినందించుచు నొక తీర్మానముచేయబడెను. దేశమున శాంతి చేకూర్చుటకు స్వరాజ్య స్థాపన మవసరమనియు, బ్రిటిష్ ఇండియాలోవలె సంస్థానములలోకూడ ఖద్దరు ప్రచారము విదేశ వస్త్ర మద్యపదార్థముల బహిష్కరణము కొనసాగించవలయు ననియు సంస్థాన ప్రజా ప్రతినిధులు లేని మహాసభచే వారిగూర్చి యేమియైన తీర్మానింపబడినది అంగీకరింపబడదనియు, ప్రజా ప్రతినిధులులేని ఏసభకైనను, సంస్థానాధీశులను, కాంగ్రెసు నుపాల్గొనరాదనియు రౌండుటేబిలు సభయందు కాంగ్రెసు వారు పాల్గొన్నట్లు చేయవలయుననియు, రౌండుటేబిల్ సభకు సంస్థానముల పక్షమున సంస్థానముయొక్క మంత్రులు మున్నగువారు ప్రతినిధులుగ పోవుచున్నారనియు, వీరి అభిప్రాయము ప్రజా అభిప్రాయము కాజాలదనియు, తీర్మానింపబడెను.

స్వాతంత్ర్యార్థము కార్యక్రమము రాబోవు సంచికలో ప్రకటింపబడును

వివిధ వార్తలు

నెహ్రూగారి ఆరోగ్యము

స్వరాజ్య కార్యకర్త నెహ్రూగారిని జైలులో దర్శించిరి. వీరు యెరవాడనుండి వచ్చినప్పటినుండి ఆరోగ్యము పొందుచున్నారట

మైసూరు తాత్కాలిక దివాను

మిర్జా ఇస్మాయిల్ సా॥ అంపకము పోయి వచ్చువరకు వి బి ఎం॥ ఎ॥ కృష్ణారావుగారు పనిచేయుదురు. వీరు కార్యనిర్వాహక సభ్యులు.

హంస మెహతాగారికి శిక్ష

వీరికి మూడు నెలల విడి శిక్ష వేయబడినది.

రావు బహదురు బిరుదము

"సమదర్శిని" పత్రికాధిపతులగు శ్రీయుత ఓంకార సుబ్రహ్మణ్యము గారికి సార్వభౌముని జన్మదినోత్సవ సందర్భమున రావు బహాదుర బిరుదు ప్రభుత్వమువారిచే ప్రసాదింపబడెను.

మరణము

బెంగాల పోలీసు ఇన్స్పెక్టరు జనరలుయగు మిస్టరు లోమను గత శనివారమునాడు మరణించిరి వీరినెవరో తుపాకితో కాల్చియుండిరికదా

బొంబాయి అధ్యక్షురాలు

బొంబాయి పత్యాగ్రహ సంఘమునకు హంస మెహతాగారి బదులు కొన్నాళ్ళకు యెన్నుకొనబడిరి,

కార్మికులపై తుపాకుల ప్రేల్పుట

ఆదివారమునాడు బొంబాయిలో కొన్ని మిల్లులలో పనిజరుగుచుండ ఇతర కార్మికులు పికెటింగు సలిపిరి. ఆమిల్లులపై రాళ్లు రువ్విరట. అందుపై పోలీసువారు తుపాకుల కాల్చిరి ౧౨ గురికి గాయములు తగిలినవి.

సంధి ప్రయత్నము

సప్రూ జయకరులిద్దరు పండిత నెహ్రూలతో నైని జైలులో సంభాషించిరి పండితులు గాంధిజీకి లేఖ వ్రాసియిచ్చిరట. గాంధిగారిని దర్శించువరకేమియు చెప్పజాలమని రాయబారులు తెలిపిరి.

యూరోపియనుల కోరిక

కలకత్తా యూరోపియనులు కాంగ్రెసునణచివేయుటకు ప్రభుత్వమువారు నిశ్చయముగాని భారతదేశమంతటను ఇది అత్యవసరమని ప్రకటించుటకు తీర్మానించిరి.

ఇండియన్ డెయిలీ మేలు సంపాదకులు

ఎఫ్. డబ్ల్యు. విల్సన్ గారు మూడు నెలల సెలవుపై ఇంగ్లండుకు వెడలిరి. వీరు రౌండు టేబిల్ సభానంతర మిందేశమునకు వచ్చెదరు.

రైనాల్డ్సుగారు

వీరు రాజప్రతినిధివద్దకు గాంధిజీ లేఖ గొనిపోయిన వారుకదా! వీరిప్పుడు ఇంగ్లండునందున్నారు. అచటివారికి భారత దేశోద్యమమునుగూర్చి యేమియు తెలియకుండుట ఇట్టి వార్తలు తెలుపు సంస్థను స్థాపించి ప్రచారము చేయుచున్నారు.

పతాకారోహణము

బొంబాయి నగరమున ఆదివారమునాడు పతాకారోహణము శాంతముగ జరిగినది.

గాంధి మలాంగు

మలాంగు అనగా పెషావరు సరిహద్దు జాతులవారి భాషలో ఫకీరుఅని అర్థము. ఒక మహమ్మదీయస్త్రీ పెషావరునుండి పోటానులో నెక్కి వచ్చుచుండ ఈ అడవి జాతుల వారు బండినుండి దించిరట కాని పిమ్మట ఖద్దరు మస్తులు చూచి గాంధి మలాంగుఅని కేకలు పెట్టిరట. ఖద్దరు ధరించినవారు గాంధి నాగిపిమ్మట తెలంపవిడిచిరని పోటానుదయ్యినను పిమ్మట వాహకు చెలిపెను.

స్థానిక వార్తలు

స్మారక సభ

గతవారము సాయంత్రము ఆంధ్ర బాలసరస్వతీ నిలయమున కోదాటి రామకృష్ణారావు బి ఏ ఎల్ ఎల్ బి గారి అధ్యక్షతను మహాత్మా శ్యామ పండిత గంగాప్రసాదు ప్రొఫెసరు రాయప్రోలు సుబ్బారావుగారి సారస్వత సభ జరిగెను. రాజమహేంద్రవరం సంస్కరణ రెడ్డిగారు వకీలు హైకోర్టు సంస్మరణ గుణములు ప్రశంసించి వారి చిత్రపటము నిలయములో పెట్టుటకు ఖర్చు నిచ్చెదమని వాగ్దానము చేసిరి

శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు బి॥ ఏ॥ ఎల్ శర్మ పంతులు రామచంద్రరావు మున్నగు ప్రముఖులు ఉపన్యసించిరి. సాయంత్రము తీర్మానముతో సభ ముగిసెను.

లలితాశ్రమము

"లలితాశ్రమము" హైదరాబాదు సుల్తాన్‌బజారులో, సేటు కిషన్‌లాల్ గారి ఎ తోటలోని ౧౫౦ లోకి మార్చబడినది.

ప్రొఫెసర్ రమారావు గారు

పండిత కేశవరావుగారి ద్వితీయ పుత్రులగు వీరు గత వారము రెసిడెన్సీ ఆర్యసమాజ మందిరమున శుక్రవారమునాడు సభజరిగెను వీరు నాలుగు విమానములు నడుప నేర్చుకొనియున్నారు. ఇచటికి సెలవుదినములలో వచ్చిరి, వీరికి అంజన్ విమానసంస్థయందు నూతనమైన విశ్రాంతి వేతనము లభించుచున్నది. న్యాయమూర్తి నిజాముద్దీన్ హాజీ బాబు కృష్ణారావుగారు రామారావుగారిని ప్రశంసించుచు ఉపన్యసించిరి దానికి రావుగారు తగినజవాబు నిచ్చుచు హైదరాబాదు నుండి విమానములు రాదనియు, ప్రస్తుత పెట్రోలు బదులు గాలివినియోగించి నడుపవలెనని వాకృచ్చిరి ఉపహారానంతరము సభ ముగిసెను

విద్యార్థుల కోఆపరేటివ్ సంస్థ

సోమవారమునాడు సికింద్రాబాదునందు జెట్ హాలులో పద్మజానాయుడుగారి యాజమాన్యమున సభ జరిగెను. రామచంద్రరావుగారు హాస్టల్‌గా ఇది విద్యాపూర్తికొరకనియు, వృత్తివిద్య నేర్పవలయుననియు ప్రబోధించిరి ఉపసంఘ డైరెక్టరులు జహాంగీర్ బి॥ ఎ॥ బి॥ కాంగారు

యువరాజుగారు

వీరు శనివారమునాడు ఉదకమండలమునకు పోయిరి

పురపారిశుద్ధ్య సంఘసభ

నిన్న సాయంత్రము ౫ గంటలకు నగరపారిశుద్ధ్య సంఘసభ ప్రారంభమయ్యెను సభా ప్రారంభమైన పదిహేను నిమిషములకు ఉపాధ్యక్షులగు రాజా వేంకట రామారెడ్డిగారేతెంచిరి. ౨౭గురు సభ్యులలో అధ్యక్షులుకాక ౧౬గురు వచ్చియుండిరి ప్రథమమున ఆనాటి కార్యక్రమము జరుపబడెను. తరువాత రాజకీయశాఖ మంత్రిగారివద్దనుండి పారిశుద్ధ్య సంఘ సభకు ఉద్యోగుల నియామక విషయమున గల యధికారముగూర్చి వచ్చిన మురాసలాలు చదివిరి, ఇందుపైన చర్చలు జరిగెను. ఈ విషయముపై చర్చించుచు న్యాయమూర్తులగు రాయ విశ్వేశ్వరనాథుగారు రాజకీయశాఖామంత్రులయొద్దనుండివచ్చిన మురాసిలాలు చాలఅస్పష్టముగ నున్నవనియు ఉద్యోగుల నియామకము మున్నగు విషయములగూర్చి వివరించుటకు ఈసంఘమునకును అధికారముండవచ్చునని ఈసంఘముచేయు కార్యములపై ప్రభుత్వమునకు పర్యవేక్షణ యుండవలయుననియు నుడివిరి.

శ్రీ పండిత రామచంద్ర నాయకుగారు మాట్లాడుచు రాజకీయ శాఖవారికి ఏయేవిషయములలో అధికారము లేదన్నివారియుట విచారకరమనియు, ఉద్యోగ నియామకాధికారము గూర్చి బాగుగ యోచింపవలసియున్నదనియు, మరల ఈ విషయమును రాజకీయ శాఖవారి యాలోచనకు పంపవలయుననియు, ఉపన్యాసముతో ముగించిరి.

అటుపిమ్మట ఉపాధ్యక్షులగు రాజా వేంకటరామారెడ్డిగారు రాజకీయ శాఖాధికారులతో తాము సంప్రదించ జాలమనియు ఈ సంఘమునకు ఆయధికారము లేకున్న సంఘమున్నను లేకున్నను సమానమేయనియు దీనిని తొలగించి పట్టణాభివృద్ధియగు రాజకీయ శాఖామంత్రిగారును, పురపారిశుద్ధ్య వ్యవహారములు చూచుకొనవచ్చుననియు వాకృచ్చిరి. తదనంతరము రాజకీయ శాఖామంత్రులును ఈ సభాధ్యక్షులును. ఆగు నవాబు మెహదీ యార్‌జంగ్ బహాదురుకు విజ్ఞప్తి పత్రము నిర్ణయింపబడెను, ఆదేశప్రకారము విజ్ఞప్తి వ్రాసిరి, ఈసభ మరల ఆ తాకీదు వచ్చిన తేదినాడు జరుగును. కావున నాటివరకు ప్రత్యుత్తరము దయచేయుటకు రాజకీయ శాఖామంత్రిగారిని కోరిరి అంతట రాత్రి ౭ గంటలకు సభ ముగిసెను. [మా ప్రతినిధి

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ స॥ భాద్రపద శు ౧౧
బుధవారము

ఆంధ్రోన్నత పాఠశాల

ఈరాష్ట్రములో ఆంధ్రులధిక సంఖ్యాకులున్నను, ఆర్థిక, సాంఘిక, రాజకీయ రీత్యా జూచినవారు తమ తోడి సోదరులకన్న చాల వెనుకబడియున్నారు. ఉన్నతాధికారులందెవరు లేరనియే చెప్పవచ్చును న్యాయవాదులన్నను మహారాష్ట్ర కర్ణాటకులె ప్రసిద్ధి కెక్కియున్నారు విద్యాధికులలో వారే హెచ్చుమంది యున్నారు దీనికి కారణమేమి? ముఖ్యముగ ఆంధ్రుల విద్యాభివృద్ధికొఱకొక ప్రత్యేక పాఠశాల లేకుండుటయే

ఆంధ్రులు దీర్ఘనిద్ర నందుండగనే మహారాష్ట్ర సోదరులు వివేకవర్ధనీ అను నొక యున్నత పాఠశాలను నెలకొల్పి స్వసాంఘీయులలో నెంతయో విద్యాభివృద్ధి చేసిరి ప్రస్తుతమీ విద్యాసంస్థ చక్కని స్వంత భవనముతోను, వసతి గృహముతోను విరాజిల్లుచున్నది ఇది మేమసూయచే వ్రాయుచున్నామని మా మహారాష్ట్ర సోదరులు తలపకుందురుగాక ఈ నిదర్శనమువలన నైనను ఆంధ్రులు కనులు విప్పుదురను ఆశతో నుల్లేఖించుచున్నాము.

ఆంధ్రోన్నత పాఠశాలావసరమునకు పెక్కు కారణములు గలవు ఒకటి ఆంధ్ర భాషాభివృద్ధి పరచుట రెండవది ఉస్మానియా విశ్వవిద్యాలయ విధానమువలన ఆంధ్రులకు కలుగుచున్న హానినుండి తప్పించుట ఈ యుద్దేశములను దృష్టియందుంచుకొనియే చిత్రగుప్తుడు గతవత్సరము ఆంధ్రోన్నత పాఠశాలావశ్యకత సూచించియుండెను ఆ యభిప్రాయమునే సమర్థించుచు ఆంధ్ర మహాసభాధ్యక్షులగు సురవరం ప్రతాపరెడ్డి బి ఎ బి ఎల్ గారు వ్రాసిన వ్యాసమును స్థలాంతరమున ప్రకటించియున్నాము పలువురు వీరి అభిప్రాయముతో నేకీభవించెదరనియే నమ్మెదము

వివేకవర్ధనీవంటి విద్యాసంస్థను ఆంధ్రులు స్థాపించుటకు శక్తిలేదా? ఆంధ్రులలో విద్యాభిమానులును, దాతలును, ధనవంతులును లేరా? ఉన్నారు గాని ఈ విషయమున శ్రద్ధవహించువారు కావలయును. ఆంధ్రజన కేంద్ర సంఘమువారీ విషయమును పూనికొనినచో కార్యసాఫల్యము కాగలదు పలుకుబడిగల ఆంధ్ర ప్రముఖులు కొందఱు సంఘముగ చేరి రాబోవు తీరునెల వరకు పాఠశాల స్థాపనకగు మూలధనము సమకూర్చినచో విద్యాశాఖ నూతనవత్సరారంభమునుండి ఈ సంస్థను ప్రారంభము చేయవచ్చును. "శుభస్య శీఘ్రం" అన్నట్లు యీ ఆలోచనలనే యేదేని నిశ్చయము కావలయును. విద్యాభిమానులును, ప్రముఖులును ఈ విషయమున వెంటనె శ్రద్ధవహించెదరు గాక!

పత్రికల తపాల చార్జి

౧౩౪౦ సంవత్సరారంభమునుండి పత్రికల తపాల చార్జి హెచ్చింపబడునని తపాలశాఖవారు ప్రకటించియున్నారు ముందు సాధారణ లేఖలవలెనే పత్రికలకుకూడ రెండు పైసల టికెటు నంటించవలయును తపాల శాఖవారికి కాగితవరుల వెలలు హెచ్చించుటచే వచ్చునాదాయము ఒకకవరూలూపాయిల హెచ్చు ఆదాయము చాల తక్కువన్నది. పత్రికలపైకూడ కొంత హెచ్చించి కొన్ని వేలు సంపాదించ సమకట్టియున్నారు ఇంతకన్నను నింకయుండబోదు మా తపాలశాఖాధ్యక్షులు బ్రిటిషు ఇండియాలోనైనను యేమి జరుగుచున్నదో చూడవలెను. అచట లేని ధనలోపము ఇచటికేమి? తపాల చార్జీలు హెచ్చుజేయుట కారణమేమో ప్రకటించి యుండిన బాగుండెడిది అట్టికారణములే యున్నచో తప్పక నొప్పుకొనవలసినదే మాకు తెలిసినంతవరకు తపాలశాఖకుతీరనిలోపమేమియులేదు కనుక శాఖాధ్యక్షులు ఆర్థిక శాఖవారి హెచ్చరికలనందవలయునని పూనుకొనిన కార్యమని తలంపవలసివచ్చుచున్నది

ఈ విషయమున మా సమకాలిక పత్రికలగు ముషీరు దక్కన్, రహబరెదక్కన్, సుభెదక్కన్ అభిప్రాయములతో మేమేకీభవించుచున్నాము. భాషా చక్రవర్తులని పేరొందిన మహోఘనత వహించిన నిజాం ప్రభువుగారు వెంటనె పర్మానా ద్వారా తపాలశాఖవారి గష్తీని రద్దుపరచెదరని కోరుచున్నాము.

కళాశాలలలో వ్యాయామము

ఇంతవరకు పాఠశాలలయందు నామమాత్రము విద్యార్థులకు వ్యాయామము చేయింపబడుచున్నది కాని కళాశాలలపై శ్రద్ధవహించలేదు ప్రస్తుతము బొంబాయి విశ్వవిద్యాలయ శిష్టసభవారీ విషయమున కొన్ని సూచనలను గావించిరి అవి త్వరలో అమలునకువచ్చునని నమ్మెదము మనరాష్ట్రమున వ్యాయామ శాఖాధ్యక్షులు నియమింపబడి ఒక సంవత్సరము కావచ్చెను కాని వీరేమిచేయుచున్నారో తెలియదు కళాశాలలలో వ్యాయామము నిర్బంధముగ చేయబడునని వినుచున్నాము కాని ఇంతవరకేమియు జరుగలేదు ఇచట అన్ని రాష్ట్రములకన్న ముందు యేవో నూతన శాఖలు ఏర్పాటు చేయబడును కాని పనిమాత్రమేమియు జరుగదు దీనివలన వ్యయమేకాని దేశమునకు లాభములేదుగదా? వ్యాయామశాఖాధ్యక్షులొక సంవత్సరమునుండి స్కీములనే తయారు చేయుచున్నారా? ఆలోచనకే ఇంతకాలము పట్టిన ఆచరణకు వచ్చుటకెంతకాలము కావలయునో? ఈ ముఖ్య విషయమునుగూర్చి విద్యాశాఖాధ్యక్షులు శ్రద్ధవహించెదరని కోరుచున్నాము.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయము

సోమవారమునాడు సాయంత్రము ఆరున్నర గంటలకు ఈ భాషానిలయ త్రింశజ్జయంత్యుత్సవము మహాముని కావ్యకంఠ గణపతి శాస్త్రిగారి యాజమాన్యమున జరిగెను. సభాభవనమంతయు ప్రేక్షకులచె నిండియుండెను. పెక్కు ఆంధ్ర ప్రముఖులను స్త్రీలను సభనలంకరించియుండిరి. కార్యదర్శులగు అ. వీరభద్రరావుగారు శాస్త్రిగారిని సభాపీఠమలంకరించుటకై కోరిరి. వారు సభావేదికపై నాసీనులైన పిమ్మట మువ్వురు బాలికలు సరస్వతి ప్రార్థన చేసిరి. డాక్టరు రామస్వామి నాయుడుగారి పుత్రికలు భారతగీతమును త్యాగరాజకృతిని పాడిరి. సంగీత విద్వాంసులగు మీనాక్షి అయ్యరుగారు హార్మోనియము వాయించిరి. రెడ్డి విద్యాలయ విద్యార్థియగు వేంకటరెడ్డిగారు మురళీగానము చేసిరి. గాదెపల్లి సత్యనారాయణగారు హిందీలో దైవ ప్రార్థనము గావించిరి. కార్యదర్శిగారు నిలయపు జీవనములో నూతన సంవత్సరమునకు స్వాగతమిచ్చుచు, భాషానిలయము చేయుచున్న కృషిని స్పష్టముగా వివరించిరి. నిలయమునకు విరాళములను పుస్తకములను ఒసంగి మహోపకారము చేసిన మహాశయులకు వందనము లర్పించిరి. అట్టివారిలో శ్రీ వామన రామచంద్రనాయకుగారు రు ౨౦౦ లును, ఆంధ్ర కేసరిరంగ అధిపతులు శ్రీ తిరుమల వేంకయ్యగారు రు ౨౦౦ లును దేవీవిలాస్ యజమానులగు శ్రీమతి పండిట వీరరాఘవమ్మగారు రు ౨౦౦ లును విరాళము లొసంగిరని తెలిపి వారినుపతను గొనియాడిరి. సంవత్సర మధ్యమున ౧౦౯ మంది సభ్యులు చాలించుకొనినట్లును రాజాలని రెండింటి ద రకన్ ౧౧౧__౦ లు ఖర్చు చేసినట్లును ఇంకను సభ్యులవద్దనుండి ... ౦ లు రావలసియున్నట్లును తెలిపి యిట్టి పరిస్థితికి తమ విచారము ప్రకటించిరి. సభ్యులు తమచందాలను వెంటవెంట చెల్లించుచుండినయెడల నిలయముత్తరోత్తరాభివృద్ధిగాంచి పనులు సక్రమముగ జరుపుటకవకాశము గలుగుటయేగాక జీతములిత్తురు లేని కార్యదర్శులు పనిచేయుట కష్టతరమగుచున్నదని సభ్యులను హెచ్చరించిరి. నిలయపు ఈ సంవత్సర ఆదాయము రు ౧౬౫__౫ లు. వ్యయము రు ౭౧౬__౧౦ లు, సంవత్సరాంతమున నిలువయున్న సొమ్ము రు ౨౦౩__౧౫__౭ లు.

అధ్యక్షులవారు జబ్బుగనున్నను చాలకాలముమాటాడిరి. శ్రీవారు ముఖ్యముగ స్త్రీలు, కులవిద్య నభ్యసించవలయుననియు వేదాధ్యయనము చేయవలయుననియు మహోపదేశము గావించిరి.

కార్యదర్శి సభాసదులందరికిని వందనములు సమర్పించెను. బాలికామణులు ఆంధ్ర మంగళగీతమును గానముచేసి హారతినిచ్చిరి. అధ్యక్షులు బాలికామణులు పెద్దలు పుష్పమాలాలంకృతులు గావింపబడిరి, సభాసదులు తాంబూలములచే సత్కరింపబడిరి. ఆంధ్రభాషా తల్లికి జయజయ ధ్వానములతో సభ విరమింపబడెను.

వనపర్తి వారసత్వపు తగాదా

(మా ప్రత్యేక ప్రతినిధి)

శనివారమునాడు ౧౦ గంటలకు మరల ఈ కేసు విచారణ ప్రత్యేక కోర్టువారియెదుట ప్రారంభమయ్యెను. ఆకేలా జంగు బహాదరు పక్ష వకీలుగారు ౭ వ తేది నాటి యిచటికి వచ్చెదరనియు కొంత రామచంద్రనాయకు గారి వాదన యీ ౪ ౫ రోజులలో ముగియవలయుననియు తెలిపిరి. నాయకుగారు తొందరచేసిన తమ పార్టీకి నష్టము కలుగునని విన్నవించిరి. దానిపై కోర్టువారు వాయిదావేసిన అవకాశము ద్వారుపని తెలిపిరి. తరువాత నాయకు గారు తమ వాదన ప్రారంభించిరి.

ఇంతకు పూర్వము కేసు నాయొక్కటి పార్టీవారు మొదట మామూలు మాఫుదాఖలాలతో ఎట్లు కేసు ప్రారంభించిరో పిమ్మట అతియాత్ వారు దాఖలుకాఖ్కా విచారించిన పిమ్మట అతియాత్ శాఖ విచారణచేయుట కధికారము లేదని యెట్లు సూచించిరో తెలిపియుండెను. ఇంతియకాక ఎదుటి పార్టీవారు ౩౮ గష్తి ప్రకారము వి తల్లా నింపియిచ్చిన పిదప అది వారసులను ప్రభుత్వమును బంధించుచున్నదని తెలిపిరి. దీనిని ఏ వాదింపు అంగీకరించలేదు. ౧౩౩౫ లో ఆర్డీనెన్సు వెలువడిన తేదీన రాయె జగన్నాథ లాలుగారు వీటికి వ్యతిరేకముగ తీర్మానించి దానికి కారణములను గూడ సూచించిరి. ఇది జరిగిన ఒకనెలకు అనగా ఈ కేసు ప్రారంభింపబడిన ౧౩౩౬ సంవత్సరములో ఈ సంస్థాన మొక రాజ్యమనియు తండ్రి చనిపోయిన పిమ్మట పెద్దకుమారుడే సంస్థానమునకు వచ్చుననియు తండ్రి చనిపోయిన పిమ్మట కృష్ణదేవరావు సంస్థానమునకు దొరయ్యెననియు ఈ సంస్థానము మామూలు జాగీరు కానందున అతియాత్ చట్టము వర్తించదనియు ఈ శాఖవారు రిపోర్టు మాత్రమే ప్రభుత్వమువారికి చేయవచ్చుననియు, నివేదించిరి. ఇట్టి మార్పులు అపుడపుడుచేయుట శాసన విరుద్ధము.

శాస్త్రిగారి సాక్ష్యము

అంత కోర్టువారు వేంకట శాస్త్రిగారిని పిలిచిరి నాయకుగారు తమ వాదన ముగియకమున్నె శాస్త్రిగారి సాక్ష్యమునగోరవలదనియు తమవాదన పూర్తి విన్న పిదప అవసరమగునో సాక్ష్యము తీసికొనవచ్చుననియు నుడివిరి కాని కోర్టువారు శాస్త్రిగారిని ఇపుడుకొన్ని ప్రశ్నలడిగెదమనియు దానివలన నాయకుగారికి బాధింపుటకు వీలుకలుగుననియు శాస్త్రిగారి పెద్దసవాలు చేయవచ్చుననియు తెలిపిరి కాని తామా ప్రశ్నకమును చూడనిది ఎటుల వీలగుననియు ఈసమయమున సాక్ష్యము గోరవాదనియు నాయకు గారనిరి కాని శాస్త్రిగారిని పిలిచిరి నాయకుగారు తమ ఆక్షేపణ రికార్డులో చెక్కించుటకై కోరిరి కోర్టువారు దీనిని అంగీకరించిరి.

అంత వేంకట శాస్త్రిగారు అప్పుడుచేసిన వారి ప్రత్యమన పిలువబడిరి తమను కే. కె. రాజాగారు వనపర్తి చరిత్రము వ్రాయుటకై పిలిపించిరనియు రాజాగారు సనదులు ఇతర రికార్డులనుండి జోషి వాసన్న కొశిరావుగార్లచే వ్రాయించెడివారనియు అదితమకు పద్యరూపమున వ్రాయుటకిచ్చుచుండెననియు అదట రాజాగారు శోధించియుండ మూడు ఉత్సరములు ఇంతవరకు ముద్రింపబడిన గ్రంథము గాక ఇంకను కొన్ని భాగములు ముద్రింపవలసియున్నవనియు తాము రాఘవాచారిగారు వ్రాసిన ప్రతులవద్దనుండెడివారమనియు ఈగ్రంథము వనపర్తి ప్రెస్సునందె ముద్రింపబడెననియు సాక్ష్యమునిచ్చిరి. అంతకోర్టువారు శాస్త్రిగారిని సోమవారమునాడు హాజరుగా నుండవలెననియు నాడు నాయకు గారు సాక్షికై ఆక్షేపణలు తెలుపవలయుననియు ఆజ్ఞాపించిరి

నాందేడు జిల్లా విద్యా పరిస్థితులు

ఈజిల్లాలో ఆంధ్రులధిక సంఖ్యాకులున్నను దీనిని ఆంధ్రనాయకులు శ్రద్ధవహించకున్నారు

(బొల్లేటి నృసింహ శర్మగారు)

గోదావరీనది యీ జిల్లా మధ్యభాగమునుండి ప్రవహించుచున్నది. ప్రతి పరిక్కును ౩ చొప్పున ౯ తాలూకాలు కలవు, ఇందు మహారాష్ట్రము మాతృభాషగాగలవారు సుమారు ౨౩౨౮౧౩ గురును, తెనుగువారు ౧౧౨౭ ౨౩ గురును తక్కుంగలవారు ఉర్దూ కన్నడముగాను కలరు, నాందేడు ఒకప్పుడు తెలుగవీరులకు రాజధానిగా నుండెను దశరథుడు శ్రుతియుతముగ సంభవించిన బ్రాహ్మణాశ్రమమగు నుతేడు ఈజిల్లాయందు కలదు అల్లే మునిసోదరులగు సిక్కులను పవిత్రస్థలమగు గురుగోవిందుగారి సమాధియు, ఘోటకములకు ప్రసిద్ధిజెందిన మాళేగాం వీరరాజన్య మకుటము, చాళుక్యక్షేత్రము, నగుఖందార్, (ఇట వాల్మీకి తా బ్రాహ్మణ సోమదేవుడు రాజ్యమేలెను) ఈ జిల్లాలో గలవు దీనికి పూర్వము నందగిరియని పేరుగలదు

ఇచటి ప్రజలు పరోపకార శ్రద్ధాశీలురును వీరులును కృష్ణులునై విరాజిలుచున్నారు. చిన్న చిన్న కారణములకై తలలు బ్రద్దలుగా జేసికొనుటకు సిద్ధముగా ౩౨ ఫసలీలో నేమున, జిల్లాలలోని న్యాయస్థానములపై అధికారిగా నున్నవారును సహప్రయాణికులముగా రిస్తాలు పోవుచుంటిమి. వారితో ముచ్చటించు సందర్భమున ఈ నెలలో నాగూరుజిల్లానందు అంగుసు హంతకులున్నారని తెల్పిరి

ఇట్టి పరిస్థితులుండి ఈ జిల్లాలో ...౩ గురు పట్టభద్రులు కలరు. జిల్లాస్థానమందు వైదికధర్మ పాఠశాలయు మహమ్మదీయుల ప్రత్యేకపాఠశాలయు కలవు అందు రెండవపాఠశాల అభివృద్ధియందున్నది సిక్కులకై నియమింపబడి యొకటి యున్నది ... బాలురకు విద్యగరపింపబడును ఈజిల్లాలో ఒక ఉన్నతపాఠశాలయు ౫ మాధ్యమిక పాఠశాలలును, సుమారు ౧౦ ప్రాథమిక పాఠశాలలును ౧౦ ఇమాది ౭ బాలికా పాఠశాలలు కలవు వీని సంఖ్య ... వీధిబడులు కలవు. అట్టిచో ప్రభుత్వము వారి పాఠశాలలు న్యాయప్రమాణముల ... దూరస్థావారి మహారాష్ట్రము ... మూల ఆంధ్రమందు విద్యగరపుటకు మొదలు పెట్టుకొనిన విమవారెవరు? ఈ జిల్లాలో మూడవవంతు ఆంధ్రులున్నను ఉర్దూ ... మహారాష్ట్రభాగమున చదివి వేయుచున్నారు. దేశీయమిల్లులలో ... నాందేడులో కలదు అందుపనిచేయు కార్మికులలో నధిక సంఖ్యాకులాంధ్రులైనవారు కుటుంబముతో నాందేడునందుగలరు అట్టిచో వేలసంఖ్యగల ఆంధ్రకార్మికుల బాలురకై తెనుగుబడి యొకటి అత్యవసరముగా నున్నదని తప్పేమి మైసలో చందాలతో నేర్పడిన రెండు వ్యాయామ శాలలు కలవు. వ్యాయామమునందధికాపేక్ష గల ... వీనికి సాయమొసగ్ఫుకలరు గ్రంథాలయములు జిల్లా మొత్తముపై సుమారు ౫ కలవు. దీనిని ఒట్టిమాదిన వీరిలో విద్యాప్రబోధము బాగుగాలేదని తోచుచున్నది కావున ఆంధ్రమగు హత్యలు కావింపబడుచున్నవి

రాత్రి పాఠశాలలకై జిల్లాధికారిగారొక సర్క్యులర్ జారీచేసిరిగాని వానికగు వ్యయమునిచ్చి సరియైన ప్రబోధము సల్పిన నిశ్చయముగ యీ ప్రాంతములో ప్రసిద్ధిగా నిరవేరును,

సరిహద్దు ప్రాంతములకు బాసర బిచుకుంద మద్నూరు మొదలగు స్థలములందు తెనుగు పాఠశాలలత్యావశ్యకములు. వీటిని గురించి విద్యాధికారులుగూడ యోచించుచున్నారు.

[illegible] విద్యాస్థితులు తెలిపినందుకెంతయు కృతజ్ఞులము. ఇతర విద్యాశాఖలు వివరముగా మీరు ప్రాంతపు స్థితిగతులు తెలిపెదరు గాక!

గ్రామ సమాచారములు

ఫరుఖునగరము

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

సుమారు నెలపదిరోజుల దినములనుండి వర్షములులేవు మన కర్షకులు తహతహ పడుచున్నారు మబ్బులు యెండకాయుచున్నవి తీక్ష్ణముగ ఎండలు గాయుచున్నవి

తహసీల్దార్ గారు

ఇచ్చటి తహసీల్దారులగు శ్రీమాన్ అట్మారావుగారు సెలవుపైనుండుటచే వారిస్థానమున శ్రీయుత హనుమంతాచారిగారు బి ఏ ఎల్ ఎల్ బి తాత్కాలికముగ పనిచేయుచున్నారు

హరికథా కాలక్షేపము

ఇచ్చటి శ్రీదత్తాత్రేయ భజన సమాజమువంక శ్రీమాన్ వేలూరు నృసింహాచార్యులవారిచే సంపూర్ణ రామాయణ హరికథా కాలక్షేపము శ్రావ్యముగ నొనర్పబడుచున్నది

శారదాబిల్లు నిరోధము

దీని గురించి ప్రజల ప్రోత్సహింపుమని తాము దెచ్చిన విజ్ఞాపనపత్రికలపై ప్రజలను సంతకము నొసగుటకు ప్రోత్సహించిరి. వీరు తిక్కిదాబాదులోని వైదికధర్మబోధిని సమాజపక్షమున శారదాబిల్లు (హైదరాబాదులో గానున్న వివాహవయో నిర్ణయశాసనము) ను ప్రతిఘటించుటకై ప్రచారము ఉద్యోగరీతిగా వారె నడిపియున్నారు వారిని రోషకవాక్యములు పఠిలోని కరతాళములు పెలురేగునని దలచియుండిరి గాని యేయొద్దులు ముగ్గురతో దప్ప కరతాళములు గావింపలేదు ఇంతేయెకాక కొందరు సభలో హాస్యాస్పదముగా వినిపించుచునై తము యుపన్యసించి దెలిపిరి శారదాబిల్లును నిరోధించుటకై వినుకొన్న పండితులు దీనికొనుటకు మహాజరులను దెచ్చియున్నారు అవసరము లేదని వారి మహజరులతో బాటు బిల్లు కనుకూలురగు వారి మహజరులు గూడ పంపుటకు గ్రామములచే ప్రయత్నములు జరుగుచున్నవి. నిజాం రాష్ట్రాంధ్ర కేంద్రసంఘమువారీ విషయమున శ్రద్ధ బుచ్చుకొని తమ సంఘపక్షమున ప్రజలలో ప్రబోధము గలిగించుటకై యొక ప్రచారకుని బంపుదురుగాక యని ప్రార్థన.

ఎలిందుల పాడు

(ఒక విలేఖరి)

గ్రంథాలయ స్థాపనమునకు ప్రభుత్వాజ్ఞ వలయునా?

గతజనవరి నెలనుండి గ్రంథాలయము నూతనోత్సాహముతో పనిచేయుచున్నది

ఈ గ్రంథాలయమున కనుబంధముగా, ఒక భజనసమాజము స్థాపించి వైదిక భజనలు జరుపుచు హరికథలు కూడ జేయింపుచు తమవలనైన సాధారణ ప్రచారము ప్రారంభించిరి నాటినుండి యీ విషయమై గారిరువురిని అన్యాయపరచి యుండలేదు, మొన్నటి జన్మాష్టమి సందర్భమున స్థానిక తహసీలుదారు గారికి ఆజ్ఞ విషయమై దరఖాస్తు పెట్టుకొనగా, వారు మొదలు అనుజ్ఞనిచ్చి తరువాత పునర్విచారణ చేసి మరల అనుమతిదొరకువరకు ఉత్సవమును ఆపివేయుమని సెలవిచ్చిరి. జన్మాష్టమి సమాపించుచుండుటచే గ్రంథాలయము కార్యనిర్వాహకులు వరంగల్లు అవ్వల్ తాలూకుదారుగారికి అనుజ్ఞనొసంగుటకు తంతివార్తలు పంపిరి. అందుపై తాలూకుదారు గారును జిల్లా పోలీసు మొహతమీమ్ గారును దయచేసి విచారించి భజన సమాజమునకు గ్రంథాలయమునకు సంబంధము లేదనియు, అసలు గ్రంథాలయమును స్థాపించుటకు అనుమతి ఆవశ్యకమని చెప్పి జన్మాష్టమి ఉత్సవమును జరుపుకొనుటకు మాత్రము ఆజ్ఞ ఇచ్చి వెడలిరి ఇదివరకే చాలాకాలమునుండి ప్రజాసేవ చేయుచున్న ఈ గ్రంథాలయమునకు ఇప్పుడు అనుమతి పడయుటకు ఎట్టి అవసరమో తెలియదు.

అడవి దేవులపల్లి

(ఒక విలేఖరి)

జంగ్లాత్ అమీను నిరంకుశత్వము

ఇచట ఇటీవలనే వర్తకసంఘము స్థాపింపబడి మిగుల పట్టుదలతో పనిచేయబడుచున్నది, ఇదివరకు అధికారవర్గమువారి కెంతయు కంటకముగా, పరిణమించెను, పోలీసు మొహతమీమ్ గారు దయచేసి విచారణ బాగ జేసిరియు, పంచనామా చేసి చాలాన్ చేయుటకు జడిసిరి మొదటిసారి యగుట మన్నించుచున్నామని చెప్పి ఇకముందు వివ్యముకు మాత్రమే విక్రయించవలయునని శాసించియున్నారు వీరు వెళ్ళగనే జంగ్లాతు అమీన్ గారు దయచేసి చిట్టీవ్రాసి వర్తకులను సామగ్రి నివ్వుమని మిగుల బాధించిరి వర్తకులు చిట్టీని నిరాకరించి నగదు రొక్కము కావలయునని చెప్పిరి అందుకువారు ఆగ్రహపూరితులై వర్తకులు వ్యవసాయపు పనిముట్లకై అడవినుండి కట్టెలు తెచ్చుకొన వీలులేదనియు, వారట్లుచేసినచో శిక్షకు గురియగుదురని జడిపించియున్నారు పాపము వ్యవసాయముపైన జీవించుచున్న ఇచ్చటి వర్తకులు స్వభావముచేత అమాయకులుగాన ఈ అమీన్ సాహెబ్ గారి ఆగ్రహమునుండి యెటుల తప్పించుకొనవలయునో తెలియక తహతహలాడుచున్నారు. దయామయులగు ప్రభుత్వోన్నతాధికారులు వెంటనే యుండలి వీరలకు కలుగుచున్న అన్యాయములు తొలగింప పూనుకొనుట యవసరము

పెద్దగుండవెల్లి

(ఒక విలేఖరి)

రెండునెలలనుండి వర్షములులేక పునాసచేనులు వాడిపోవుచున్నవి ఎండలు దినదినాభివృద్ధి గాంచుచున్నవి

గ్రామజాతర

మొదటి గ్రామజాతరవలన శాంతి, క్షేమములు తక్కువ అయినందున దేవతలను ముట్టుపుగట్టి రెండువారముల క్రిందట మరి జాతర జరిపినారు శాంతి, క్షేమములవలన ౯ంగురు మరణించినారు.

గృహ పరిగణనము

పట్టి గిర్దావరు సాహెబ్ చే అనుజ్ఞ దొరికినందున పటేలు పట్వారీలు ప్రతిగృహమునకు నంబర్లువేసి లిస్టు పంపించినారు. మొత్తము ౩౬౭ గృహములు గలవు

పాఠశాల

కలరావలన మూసివేయబడిన పాఠశాల తెరవబడినది. పిల్లలు క్రమముగ వచ్చుచున్నారు

భజన మండలి

ఇచ్చట సంగం సోమయ్యగారును శ్రీమాన్ ... రంగాచారిగారును భజనమండలి యేర్పాటుచేసి ప్రతిశనివారము రాత్రులందు భజన సల్పుచున్నారు

పురపారిశుద్ధ్యము

ఎక్కడ చూచినను పెంటలు, గుంటలు ... యున్నవి ఇదివరకు పటేలుపట్వారీలకు పారిశుద్ధ్య విషయమయి సూచన గావించియుంటిని గాని వారు శ్రద్ధ వహించలేదు. ఇకనైనను శ్రద్ధ వహించెదరుగాక!

బాసర

(స్వంత విలేఖరి)

కాలము

వర్షములులేవు. వర్షములకై కర్షకులందరు కలసి సుమారు ౨౦౦ రూ. చందా వసూలుచేసిరి. ఈ మొత్తము సంతతధారగా మహారుద్రాభిషేకముకై వినియోగించుచున్నారు

కలరా

తప్పుకారణము ఆరోగ్యశాఖాధికారి వచ్చియున్నారు పల్లె పరిశుభ్రపరచుచున్నారు

గణపతి

బాలబోయినుండి తెప్పించిరి దీనినిగూర్చి సామాజికుల గణపతమండలివారి కృషి మెచ్చదగినది

మెదకు

[ఒక విలేఖరి]

కాలస్థితి

౧౫ రోజులనుండి ప్రతిదినము వర్షము కురియుచు ప్రజలచే "పాడువర్షము రా బాబు" అనిపించినది. ఇప్పుడు వర్షములు లేవు.

కలరా

ఒకమాసమునుండి కలరా ఇచట కలదు. రోజుకు ౨, ౩, ౪ గురు చనిపోవుచున్నారు.

డాక్టరుగారు

మా వూరి డాక్టరుగారతిశ్రద్ధతో పనిజేయుచున్నారు. హైస్కూలులో సభజరిపి విద్యార్థులు కలరానుండి తప్పించుకొను విధమును, ఒకవేళ కర్మవశాత్తు కలరా తగిలినయెడల నివారణోపాయములను చక్కగా బోధించిరి. తహసీలు కచేరిలో మున్సిపాలిటీవారి సభ జరిగినది. అందు డాక్టరుగారుపన్యసించుచు గ్రామములోని సందులు, గొందులు, రోడ్లు మొదలైనవి పరిశుభ్రముగా నుంచుటత్యవసరమని చెప్పిరి. ఇందుకుగాను ప్రతివీధికి ఆవీధిలో నుండెడు పౌరులలో పలుకుబడిగలవారిని అధికారిగా నియమించి, అతనికి కొందరు మున్సిపాలిటీ పనివారి నొప్పగించి, ఆవీధిని పరిశుభ్రము జేయు భారము వాతని తలపై బెట్టిరి. ఇన్నియు డాక్టరుగారి యేర్పాటులు ఏమిలాభము? ఒక్క ప్రతినిధియు వీనిని బాగు జేయించినట్లగపడదు. మున్సిపాలిటీవారీవిషయమయి శ్రద్ధ వహింతురుగాక.

ఉస్మానియా హైస్కూలు

హెడ్మాస్టరుగారు గ్రామములో కలరా ఎక్కువైనందున పిల్లలు స్కూలుకు రాకపోవుటమువలనను స్కూలు ౧౫ రోజులవరకు మూసివేసిరి.

గ్రంథాలయము

శ్రీకృష్ణ ఆంధ్రగ్రంథాలయము" చక్కగా పనిచేయుచున్నది. చందాదారులసంఖ్య దినదినాభివృద్ధి యగుచున్నది. కాని స్థానికులుమాత్ర మింకను గ్రంథాలయము ఎడ అశ్రద్ధనే జూపుచున్నారు. స్థానికులు శ్రద్ధ వహించుటకు వారికి పరమేశ్వరుడు బుద్ధిగలుగజేయు గాక.

శ్రీకృష్ణాష్టమి

గ్రంథాలయమువారు శ్రీకృష్ణ జయంత్యుత్సవమును గ్రంథాలయ భవనమున జరిపిరి. శ్రీకృష్ణుని జీవితమునుగూర్చి వేంకటశివశాస్త్రి రామశాస్త్రిగార్లుపన్యసించిరి.

శ్రీకృష్ణ భజన సమాజము

పైపేర గ్రంథాలయమువారొక భజన సమాజమును స్థాపించిరి. కృష్ణ జయంత్యుత్సవము ముగిసినవెంటనే భజన సమాజ ప్రారంభోత్సవమును జయరాం బి. ఏ. గారి అధ్యక్షతక్రింద జరిపిరి. అధ్యక్ష మహాశయులు సంగీతమును గురించియు భక్తినిగురించియు ఉపన్యసించిరి, తదుపరి సంగీతము పాడి సభ్యుల తన్మయుల గావించిరి. కొంచము సేపటి వరకు భజనజేయబడెను. పిమ్మట అధ్యక్షులకు ఉపన్యాసకులకు కృతజ్ఞతా వందనములతో సభ జయప్రదముగా ముగిసెను.

కోడంగల్

(ఒక విలేఖరి)

కాలస్థితి

నెలరోజులనుండి బొత్తిగా వర్షములేదు. పునాస పైరులన్నియు ఎండిపోవుచున్నవి.

దీపములు

గ్రామములో అక్కడక్కడ పెద్దపెద్దత్రోవలలో సఫాయి వారిచే దీపములు వెలిగించబడుచున్నవి. కాని గుత్తేదారుయింకను సకాలమునకు వెలిగించు ఏర్పాటుచేయలేదు. వారి యిష్ట ప్రకారము ఏ ౮ ఘంటలకో ౯ ఘంటలకో దీపములు వెలిగించబడుచుండును.

పాఠశాల

ఇక్కడ ప్రభుత్వపు మాధ్యమిక పాఠశాల గలదు. అదేమి కారణమో కాని రెండు మాసములనుండి స్కూలు స్వాగా చక్కగా లేదు. ప్రధానోపాధ్యాయునితో సహా నలుగురుపాధ్యాయులు గలరు. ఇద్దరు సెలవులపై యున్నారట. ఇద్దరు స్థలాంతరమునకు మార్చబడినారట. మార్పు జరిగి నెలరోజులైనను క్రొత్తవారు రానులేదు. నలుగురు మాస్టర్లు లేనప్పుడు పిల్లల విద్యయెంత క్రమముగా జరుగునో చదువరులే యూహింతురుగాక.

కేశవ వాచనాలయము

మొదటియందింత చురుకుగా పని జరుగుటలేదు. పత్రికలు వచ్చుచున్నను ఏముగ్గురనలుగురో తప్ప తక్కినవారెవ్వరును పత్రికలు చూడరు!

డోకూరు

[ఒక విలేఖరి]

గ్రంథాలయము

ఈ గ్రామములో గ్రంథాలయము స్థాపించి దాదాపు రెండుసంవత్సరము లయినది. గ్రంథాలయమున పుస్తకముల సంఖ్య (౨౧౧) గోలకొండ ఆంధ్ర దినపత్రికలు మొదలగునవి వచ్చుచున్నవి. ఆంగ్లపత్రికకొరకు చందా వసూలుచేయబడినది. నిలువ ధనములేదు. చందాదారులు సుమారు [౩౫] మంది ఉన్నారు. సకాలమునకు చందాలను ఇచ్చుట లేదు.

జీవన్ముక్త భజన మందిరము

ఇచటి గ్రంథాలయముపై అనురాగముగలవారు కొందరి వ్యావహారిక సద్గ్రంథముపై నిష్కారణ వైరమూని జీవన్ముక్త భజన మందిరమనుపేర నొకసంస్థ మూడుమాసముల క్రింద స్థాపించిరి. ప్రతిశనివారము సోమవారములందు భజన కీర్తనలు జరుగుచున్నవి. ఈ మందిరము శ్రీయుత నారసింహారెడ్డి గారి యింట గలదు. దాదాపు [౧౨౦] పుస్తకములున్నవి సమదర్శిని వైశ్యవారపత్రిక తెప్పించుచున్నారు.

వర్షము

ఒకమాసమాయెను వర్షములు బొత్తిగాలేవు. వేరుసెనగ మొదలయిన పునాస పంటలు చెడిపోవునని రైతులు చింతించుచున్నారు. చెరువులలోని కొంతవరకు నచ్చుకచే వరిపైరు సాగుచేసియుండిరి.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు —హైదరాబాద, సికింద్రాబాద

కర్రెంటు డిపాజిట్స్:—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీరొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తియి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ రొక్కముల యందునుఉండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు [illegible] చెల్లుబడి మొత్తమునకు [illegible] నూటికి [illegible] వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సుడ డిపాజిట్స్:—

నిలువ జెట్టుబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచుకొనదలచినను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుంచవచ్చును. వీని వడ్డీ బాబతులు [illegible] తెలుసుకొనవచ్చును

[illegible] డ్రాఫ్ట్సు, క్యాష్ క్రెడిట్లు:

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును

[illegible] డ్రాఫ్టు [illegible] హైదరాబాద నుండి యివ్వ చేయబడును. [illegible] 10 [illegible] లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తిగారి [illegible] అమ్మబడును

[illegible] ముద్రవేసిన పంపిన పైకమును జమానతులను జాగర్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. దాని మీద వడ్డీ [illegible] ప్రతి విధమైన బ్యాంకు కార్యము జరుపబడును.

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందు సుప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింప బడును.

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు [illegible] ఎం. డి. ఏ. గారి సలహా ప్రకారము మందులు పంపుదుము.

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో

[illegible] రెసిడెన్సీ రోడు హైదరాబాదు (దక్కన్)

దక్కన్ హేరాయిల్ కంపెని హైదరాబాదు

[illegible]

ఈ కరిశ్రమాలయము నుండి వస్తువులు తయారు చేయబడినవి.

దక్కన్ హేరాయిల్ [illegible] దక్కన్ హేరాయిల్ [illegible] హేరాయిల్ [illegible] దక్కన్ [illegible]

[illegible]

[illegible]

DECCAN HAIR OIL

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, [illegible] వస్తువులు, ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్‌గికర్ గౌలిగు డెం పుత్లిబావి హైదరాబాదు

మీ వ్యాపార మభివృద్ధి పరచుటకును

నిజాం రాష్ట్రము నందలి ప్రతి పల్లెటూరి వారికి

తెలుపుటకును

గోలకొండ పత్రికలో

ప్రకటనలు వేయించుడు. నేడే మా తగ్గింపు ధరలకై వ్రాయుడు.

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగా నుండవలెనని కోరుకొనుచుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను. అట్టి ఆరోగ్యమునకై

ఆతంకనిగ్రహ పత్రలు

వాడుడు, వేనవేలు ప్రజలుకూడ సౌఖ్యము ననుభవించు చున్నారు. ఒక సారి వాడిచూచినగాని మీకు బోధపడదు. [illegible] మాత్రలుగలడబ్బి ౧ కి ౧-౦-౦ వివరములకుయుచితముగా పంపబడుమా పుస్తకమును చూడుడు

దొరకువారు:—

ఆతంకనిగ్రహ ఫార్మసీ

[illegible] మద్రాసు,

ఏజంటు:—N. [illegible]

[illegible]

ఆంధ్ర బుక్కు డిపో

కృష్ణాలక్ష్మిసచిత్రమాసపత్రిక సం॥ చం॥	4_12_0
సమదర్శిని అర్ధవారపత్రిక సం॥ చందా	5_16_0
,, దిన పత్రిక	17_13_0
ఆంధ్ర వారపత్రిక సం॥ చందా	4_12_0
హిందూలా, ధర్మశాస్త్రము.	7_8_0
నిత్యానుసంధానము టీకాతాత్పర్యము.	5_2_0
[illegible] సావిత్రి	1_0_0
ఆత్మకథ మహాత్మా గాంధిగారిజీవితము	1_0_0
ఆంధ్ర భగవద్గీత, అ. సోమరాజరావుగారి కృతము	1_3_0

మావద్దసమస్త గ్రంధములను దొరుకును. పుస్తకములను వి.పి. గా పంపగోరువారు [illegible] ద్వారపంపవలయును. పుస్తకములకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయవలయును.

నా. గౌరీశంకరవర్మ అండు కో

666 [illegible] హైదరాబాదు (దక్కన్)

క్రొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పుష్ప విత్తనము లమ్మబడును. మరియు [illegible] నిచ్చెదము. ధరల పట్టిక [illegible] పంపబడును.

ఎం. ఆర్. [illegible] ఎక్. ఆర్. ఎచ్. ఎస్. ([illegible]) తోట వ్యవసాయ నిపుణుడు. [illegible] ఇనిస్టిట్యూట్ [illegible]

హైదరాబాదు దక్కన్

పుష్పతార హేరాయిల్

ఇందు క్రొవ్వుగాని వెంట్రుకలకు నష్టము కలిగించు ఇతరవస్తువులుగాని పదార్థము కలియలేదు. ఇది మెదడుకు బలము కలిగించును గనుక మెదడుతో పనిచేయువారలకు చాలామంచిది. ఈ గుణములు కలిగియు సువాసనయందు నిరుపమానమై యున్నది సీసా ౧ కి రూ ౧

ఓటో పుష్పతారా

మంచి మల్లెపువ్వుల సువాసన గలది వెల సగము ఔన్సు ౧-౧౨-౦ పావుఔన్సు రు ౧-౦-౦ ఒక డ్రాము అ. ౧౦ మువ్వావు డ్రాము అ. [illegible]

BHAGWAN & Co
Perfumers Guljar House
HyderabadDn.

ఈ సిగరెట్లు అన్ని హోటలలో దొరకును

పానిడ్యూ సిగరెట్లు

మూడు అణాలు

HONEYDEW
TRADE MARK
CIGARETTES

గోలకొండ బుక్ డిపో

౧	రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨	సంఘోద్ధరణము	౦-౨-౦
3	పంచముల చరిత్ర	౦-౮-౦
౪	భారతీయ స్త్రీ ధర్మములు	౦-౮-౦

ఈ నాలుగు గ్రంధములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జడికంటి రామశతకము 3 బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయ వ్యాధి ౫ కృష్ణాలవారి మొత్తము ఒక రూపాయి పుస్తకములు ఉచితముగ నివ్వబడును తపాల ఖర్చు వేరు

కొరకు నాలియ్యాత్రులు వాకిట ౯ ౩ లు

గోలకొండ బుక్ డిపో
౧౨౦, త్రూపుబజారు హైదరాబాదు (దక్కన్)

హైదరాబాదు సుదర్శన హోటలు
(Sudershan Hotel)
అఫ్జల్ గంజ్ హైదరాబాద

విశాలమైన గదులు పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యగా ఆఫీసులు కార్యాలయములు పాఠశాలలు మార్కెటులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు ... వెంటనే వివరములు కనుగొనుడు

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1. బి. ఎస్. శెట్టి అండు కో రెసిడెన్సీబజారు
2. నా. గౌరీశంకరవర్మ ,,
3. కాళిదాసు బి పురోహిత్ ,,
4. సి. దుర్గామెహతా ధర్మసు మసీదు ఎదుట } గౌలిగూడ

సికింద్రాబాదు

1. మట్టుపల్లి నారాయణ మార్కెటు బజారు

డొంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౫ అణాలు

అన్ని చోటులందును దొరకును

K. T. DONGRE & Co
GIRIGAUM, BOMBAY

అమృతాంజనము

తలనొప్పులు, వార్శ్వపు నొప్పులు, పడిసెము, జెబ్బులు, తీపులు, వాపులు అను గోలకొండకు వజ్రాయుధము.

AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan
BOMBAY

అమృతాంజనము డిపో
మద్రాసు బొంబాయి

గోలకొండ పత్రిక
త్రూపు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు.	౭-౦-౦
అర్ధ	,,	౩-౧౨-౦
విడి పత్రిక		౦-౧-౪